మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగుళాంబ గద్వాల /నారాయణపేట

# అధికారంపై కాంగ్రెస్ పగటికలలు..

**పాలమూరు ఎత్తిపోతల జాప్యానికి కాంగ్రెస్సే కారణం..**

**తెలంగాణను ఆంధ్రలో ఎడారి చేసినందుకా కాంగ్రెస్ ను గెలిపించేది..**

**జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది..**

**కాంగ్రెస్ దళిత, గిరిజన ఆత్మగౌరవ సభపై మంత్రి నిరంజన్ రెడ్డి కౌంటర్**



**వనపర్తి ప్రతినిధి,జనవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారం కోసం కాంగ్రెస్ పగటి కలలు కంటుందని తెలంగాణ ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ చేతికి అధికారం ఇవ్వబోరని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నిర్వహించిన దళిత, గిరిజన ఆత్మ గౌరవ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రసంగానికి మంత్రి నిరంజన్ రెడ్డి కౌంటర్ గా ప్రెస్‌నోట్ విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాప్యానికి కారణమయ్యారని ఇప్పటికి సుప్రీం కోర్టులో కేసులు నడుస్తున్నాయని ప్రజలు రైతులపై ఎలాంటి ప్రేమ, అభిమానం కాంగ్రెస్ పార్టీకి లేదని ఎద్దేవ చేశారు. తెలంగాణను ఆంధ్ర లో కలిపింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ఇందుకు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలా అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రలో కలిపిన తెలంగాణ ను తిరిగి సాధించుకునేందుకు వేల మంది విద్యార్థుల ఆత్మబలిదానాలకు కారణమైన కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు ఓటు ఎలా వేస్తారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో 11లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని రాబోయే 2ఏళ్లలో 23 నుండి 24లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. గత కాంగ్రెస్ పాలనలో రూ.30,40వేలకు మాత్రమే రైతులు భూములు అమ్ముకున్నారు ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడ చూసిన ఎకరం పొలం రూ.20లక్షలకు పైగానే ధర ఉన్నదని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13లక్షల మంది రైతులకు రైతు బంధు పథకం అందుతుందని అన్నారు. 4లక్షల మంది ఆసరాపెన్షన్లు ఇస్తున్నామని కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మీ, న్యూట్రీషన్ కిట్ పథకాలతో సామాన్య ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. జాతీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని మంత్రి ఎద్దేవ చేశారు. ఇవన్నీ గమనిస్తున్న తెలంగాణ ప్రజలు కొరివి దెయ్యం లాంటి కాంగ్రెస్ ను ఆదరిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్రలో కూడా ఘోరంగా విఫలం కాబట్టే బీజేపీ నియంత్రుత్వానికి కారణమైందన్నారు. సరైన సమయంలో బీజేపీ పై పోరాడకుండా కాంగ్రెస్ చేతులుకట్టుకోని కూర్చుంది అని అన్నారు. గుజరాత్ లో ఎన్నికలు జరుగుతుంటే ప్రచారానికి వెళ్లని రాహుల్ గాంధీ బీజేపీ ని ఎలా ఓడిస్తారని మంత్రి ప్రశ్నించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ టోకున అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నోరుమెదపడంలేదని అన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం రోడ్డెక్కితే ప్రతిపక్ష పాత్ర పోషించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ పార్టీ చతికెలో పడిపోయిందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ గా అవతరించిన ఉద్యమ పార్టీ కేంద్రంపై పోరాడుతుందని తెచ్చిన తెలంగాణకు తూట్లు పొడవడం కేసీఆర్ పై నిత్యం నిందలు వేయడంతోనే కాంగ్రెస్ నిమగ్నం అయి ఉన్నదని తెలంగాణ వ్యతిరేకులకు ఊతమివ్వడం, తెలంగాణ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర కాంగ్రెస్ పార్టీ ఏనాడు పోషించలేదని రాష్ట్రంలో గెలుపు సంగతి అటుంచితే కాంగ్రెస్ ఇంటి పోరు తేల్చుకోవాలని మంత్రి హితవు పలికారు.

## బ్యాలెట్, కంట్రోల్ ఈవిఎంలను జాగ్రత్తగా..

# చెక్‌చేసి గోదాములో భద్రపరచాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త :** జిల్లాకు వచ్చిన బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను జాగ్రత్తగా చెక్‌చేసి ఈవిఎం గోదాములో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కంట్రోల్ యూనిట్లు 837, బ్యాలెట్ యూనిట్లు 1070 వచ్చాయని, ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైద్రాబాద్ వారి ఆదేశానుసారం కొత్త ఈవిఎంలు జిల్లాకు వచ్చాయని, హైదరాబాద్ ఎలక్షన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారు హైదరాబాద్ నుండి వచ్చినవారు బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు బాటరీ సహాయంతో పని చేస్తున్నాయా,లేదా అని చెక్ చేసిన అనంతరం వాటిని గోదాములో జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఈవిఎంలు భద్రపరిచే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని బాక్స్ ల లెక్క సరిచూసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన కొత్త బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల వారి సమక్షంలో ఈవిఎం గోదాములో భద్రపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, తహసిల్దార్లు వెంకటేష్, వీరభద్రప్ప, సూపరింటెండెంట్‌లు రాజు, వరలక్ష్మీ, ఆర్ఐ సురేష్, సిపిఐ వెంకటస్వామి, వైఎస్ ఆర్టీపి రెహమాన్, కాంగ్రెస్ ఇసాక్, టిఆర్ఎస్ మురళి పాల్గొన్నారు.



ఈవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

## మండల స్థాయిలో రెడ్‌క్రాస్

# సేవలను మరింత బలోపేతం చేయాలి

**మంత్రి చేతులమీదుగా రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ ప్రారంభోత్సవం:జిల్లా కలెక్టర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ జిల్లాశాఖ ద్వారా ఏర్పాటు చేయనున్న బ్లడ్ బ్యాంకును త్వరలోనే రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికి, మండలస్థాయిలో రెడ్‌క్రాస్ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందుకుగాను రెడ్‌క్రాస్ తరపున మండలాలలో ప్రత్యేక సమావేశాలను నిర్వహించాల్సిందిగా ఆయన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు లయన్ నటరాజ్‌ను ఆదేశించారు. సోమవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆసుపత్రి కార్మికుల నుద్దేశించి ఏర్పాటు చేసిన బ్లాంకెట్లు, హైజనిక్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 140 మంది ఆసుపత్రి కార్మికులకు హైజిన్ కిట్లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా మంచి కార్యక్రమాలు చేపడుతున్నందుకు అభినందించారు. ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని, రెడ్‌క్రాస్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. రెడ్‌క్రాస్‌కు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు డా.శ్యాముల్, ట్రెజరర్ జగపతిరావు, డా.జీవన్, డా.కార్తీక్, డా.శిరీష పాల్గొన్నారు.



హైజిన్ కిట్లు అందజేస్తున్న కలెక్టర్

# అందిన దరఖాస్తులను పరిష్కరించండి..

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 23 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ లకు సంబంధించిన దరఖాస్తులు 5, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 29 మొత్తం 34 దరఖాస్తులు స్వీకరించినట్లే ఆమె తెలిపారు. జిల్లా అధికారులు అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రత్యే అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా కృషి చేయాలని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కంటి వెలుగు కార్యక్రమం వివరాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి రిపోర్టులు అందించాలని ఆమె ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే రీడింగ్ అద్దాలను వారికి అందించాలని, కంటి పరీక్షల నిమిత్తం వచ్చే వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె అన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేక అధికారులు కంటి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని ఆమె తెలిపారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు.



దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన

# పరిష్కరించండి: జిల్లా ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి క్రైమ్,జనవరి 23 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10మంది ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ అపూర్వ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. 04 భూ ఫిర్యాదులు, 03 భార్యభర్తల ఫిర్యాదులు, 03, పరస్పర గొడవల ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించడం జరిగింది.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

# ధరణి మాయ..!



మాచారం శివారులోని వెంచర్ వద్ద బాధితుల ఆందోళన

- బాధితుల ఆందోళన చేస్తే ప్లాట్లు ఉన్నాయని తెలిసింది..
- కలెక్టర్‌కు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటాం..
- అది వ్యవసాయ భూమే అనుకున్నా.. అందుకే రిజిస్ట్రేషన్ చేశా..
- మాచారం శివారు వెంచర్‌పై తాసిల్దార్ క్లారిటీ
- బాధితుల ఆందోళనకు మద్దతు తెలిపిన జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



బాధితులతో కలిసి తాసిల్దార్‌ను నిలదీస్తున్న అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి23, ప్రభాతవార్త :** మాచారం శివారులోని 41,42,43 సర్వే నెంబర్లలో ప్లాట్లుగా ఉన్న 14ఎకరాల భూమిని తిరిగి వ్యవసాయ భూమిగా రిజిస్ట్రేషన్ చేయడంపై బాధితులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. కాగా సోమవారం ఉదయం కూడా తమ ఆందోళన కొనసాగించారు. ఈమేరకు జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో సీఐకి బాధితులు ఫిర్యాదు చేశారు. డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన తాసిల్దార్‌పై, దీని వెనక ఉన్న దౌర్జన్యానికి పాల్పడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. అక్కడి నుంచి బాధితులు ర్యాలీగా వెంచర్ వద్దకు చేరుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ నిరసన తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వెంచర్ వద్దకు చేరకొని బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అక్కడి నుంచి జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తాసిల్దార్‌ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త దోరెపల్లి రవీందర్ భూదందాలు చేస్తున్నారని, ఈ వెంచర్ డబుల్ రిజిస్ట్రేషన్‌లో ఆయన హస్తం ఉందన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అండతోనే బీఆర్ఎస్ కౌన్సిలర్లు భూదందా చేస్తూ పేదలను దోచుకుంటున్నారని ఆరోపించారు. తాసిల్దార్ కూడా లక్ష్మినారాయణ కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నారు. దోరెపల్లి అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని వెల్లడిస్తానని చెప్పారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, తమ ప్లాట్లకు రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

**కలెక్టరకు నివేదిస్తాం..**

**తాసిల్దార్ లక్ష్మినారాయణ**

కొత్త ఆర్వోఆర్ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ అనేది స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా జరుగుతుంది. 44సర్వేల నెంబర్ 3ఎకరాల డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు వచ్చింది. గతంలో ప్లాట్లు అయినట్లు మా పరిగణలోకి రాలేదు. అందకముందు పహణి ప్రకారం వ్యవసాయ భూమిగానే నమోదు అయిఉన్నది. ఇప్పుడు ప్లాట్లు ఉన్నాయని చెబుతున్నందునా నానే పై అధికారులకు నివేదిక పంపి , సర్వే నెంబర్‌ను బ్లాక్ చేయిస్తాను. కలెక్టర్‌ను కోరి రిజిస్ట్రేషన్ ఆపేప్రయత్నం చేస్తాను.

## ప్లాటే మాకు ఆధారం..



మేము ఒక్కో రూపాయి కూడబెట్టి వెంచర్‌లో ప్లాటు కొనుగోలు చేశాం. ఇప్పుడు అది మాది కాదు ఎక్కడి పోవాలి. మేము ఎలా బతకాలి, ఎందుకు బతకాలి. మాకు ఇంక ఎలాంటి ఆధారం లేదు. మా పాప పైచదువులకు, పెండ్లికి ఉపయోగపడుతుందని ఎంతో జాగ్రత్తగా పొదుపు చేసిన డబ్బులతో ప్లాటు కొన్నాం. ఇప్పుడు ఎవరో వచ్చి మాది అంటే ఎట్లా. కనీసం ఎలాంటి పరిశీలన చేయకుండా తాసిల్దార్ ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు. మాకు న్యాయం చేయాలి.

**- బాధితుడు విజయ్‌కుమార్, పాతబజార్, బాదేపల్లి**

# ఆరునెలల్లో మార్కండేయ ప్రాజెక్టు పూర్తిచేస్తా..!

- మార్కండేయ పైలాన్‌ను 101 బిందెల నీటితో శుద్ధి
- మర్రి అంటే నీడ... నాగం అంటే విషం
- అంబేద్కర్ పూలె విగ్రహాలకు పూలమాల వేయనోళ్లు... దళిత గిరిజనుల
- ఆత్మగౌరవం గురించి మాట్లాడడం విడ్డూరం
- అభివృద్ధిపై చర్చకు నాగం సిద్ధమా..?
- దమ్ముంటే సవాల్ స్వీకరించి చర్చకు రా లేకపోతే తప్పుకో
- ప్రభుత్వ నిధులతో పాటు సొంత డబ్బుతో ప్రజలకు సేవ చేస్తున్నా
- ఓటుకు నోటు దొంగ రేవంత్.. నన్ను విమర్శించే స్థాయి నీకు లేదు:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి,జనవరి 23 ప్రభాతవార్త :** రాబోయే ఆరు నెలల్లోనే మార్కండేయ రిజర్వాయర్ పూర్తిచేసి సాగు, తాగునీరు ప్రజలకు అందిస్తానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. కేంద్రం నుండి శాయిన్‌పల్లిలోని మార్కండేయ రిజర్వాయర్ పైలాన్ వరకు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి భారీ బైక్‌ర్యాలీ ద్వారా చేరుకున్నారు. అంతకు ముందు బిజినేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్, పూలె కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి పాదాభివందనం చేసి నివాళులర్పించారు. మార్కండేయ రిజర్వాయర్ పైలాన్‌ను 101 బిందెల కృష్ణమ్మ నీటితో కడిగి శుద్దిచేసి మాట్లాడారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ పేరుతో నిర్వహించిన సమావేశానికి వచ్చిన నాయకులంతా దళిత, గిరిజనులకు ఏమి చేస్తామో చెప్పకుండా కేవలం నన్ను తిట్టడానికే నాగం రూ. 5 కోట్లు పెట్టి బహిరంగ సభ పెట్టాడని ఎద్దేవా చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు మర్రి అంటే నీడగా వెన్నంటే ఉండి పని చేస్తున్నానని, నాగం జనార్ధన్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక నాగుపాములా విషం చిమ్ముతూ ప్రాజెక్టులపై కేసులు వేశాడని అన్నారు. నియోజకవర్గానికి ఎనిమిదేళ్లలో నేను చేసిన అభివృద్ధిపై, 25 ఏళ్లలో నాగం చేసిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు తాను సిద్దమని, దమ్ముంటే చర్చకు నాగం సిద్దమా? అని సవాల్ విసిరారు. ప్రభుత్వం నుండి నిధులు తేవడంతో పాటు నా సొంత డబ్బుతో ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. బిజినేపల్లిలోని అంబేద్కర్, పూలె విగ్రహాలకు పూలదండ వేయని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దళిత గిరిజనుల ఆత్మగౌరవం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో పట్టుబడ్డ దొంగగా రేవంత్‌రెడ్డికి నన్ను విమర్శించే స్థాయి లేదని విమర్శించారు. ఇప్పటికే గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి నేరుగా ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని వాటిని ప్రాధాన్యత క్రమంలో తీర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాలని చూస్తున్న నాయకులకు ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజ్‌గౌడ్ ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముడావత్ రామునాయక్, నాయకులు రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



బిజినేపల్లి నుండి ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే



మార్కండేయ పైలాన్‌ను కృష్ణమ్మ నీటితో శుద్ధి చేస్తున్న ఎమ్మెల్యే

## గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**మూసపేట, జనవరి 23 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలో సోమవారం రూ.9లక్షలతో అలిఫ్ సంస్థ వారు నాబార్డు వారి సహకారంతో మెల్లమాంబ పొటరీ ప్రొడ్యూర్ కంపెనీ లిమిటెడ్ వారు మట్టి పాత్రల తయారీ కేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భూమిపూజ చేశారు. నందిపేట గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం రూ. 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. సంకలమద్ది గ్రామం లో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడి భవనానికి రూ. 20లక్షల వ్యయంతో నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. పోల్కంపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. పోల్కంపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సంకల్‌మద్దిలో పోల్కంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ముందుచూపుతో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు దేవరకద్ర నియోజకవర్గంలో రైతులకు రైతుబంధు పథకం ద్వారా రూ. 960 కోట్లు అందజేశామని తెలిపారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో కొత్తగా రోడ్లు వేసుకున్నామని అలాగే ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతిఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీరందిస్తున్నామని తెలిపారు. ఈ గ్రామంలో 2014,2018లో నాకు సపోర్టు చేసి మంచి మెజార్టీ అందించాలని అలాగే రానున్న ఎలక్షన్‌లో కూడా మంచి మెజార్టీ అందిస్తారని తెలిపారు. దేశంలో 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలో కూడా జరగని అనేక సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. రైతుభీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి భరోసా ద్వారా ఐదు లక్షల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణకు పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు - మిగతా2లో..



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

# కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే.. ఆర్‌వోబీ పనుల్లో జాప్యం..



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని అప్పన్నపల్లి ఆర్‌వోబీని పరిశీలిస్తున్న బండి సంజయ్





జడ్చర్ల బ్రిడ్జి వద్ద గజమాలతో సత్కరిస్తున్న స్థానిక నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే జడ్చర్ల–మహబూబ్‌నగర్ రోడ్డు, ఆర్‌వోబీ బ్రిడ్జి పనుల్లో జాప్యం జరిగిందని, కేంద్రం నిధులు మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం మాత్రం ఒప్పందానికే పరిమితం అయ్యారే తప్పా మ్యాచింగ్ నిధులు ఇంతవరకు ఇవ్వలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ తెలిపారు. మరుగుదొడ్లు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, రేషన్ బియ్యం పంపిణీకి సైతం కేంద్రమే నిధులిస్తుంటే కేసీఆర్ మాత్రం మేమిస్తున్నాం అంటూ ప్రచారం చేసుకుంటున్నారని, గులాబీ రంగులు వేసుకుంటున్నారని బండి సంజయ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 24న నిర్వహించనున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జడ్చర్ల నియోజకవర్గం నుంచి కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అప్పన్నపల్లి రైల్వే ఆర్‌వోబీ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు మోడీని తిట్టడమే తప్పా వేరే పని లేదన్నారు. అభివృద్ధి జరిగితే కేంద్రానికి పేరు వస్తుందనే అక్కసుతో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్ రావాడానికి నరకం చూసినా ప్రజలు, నానా ఇబ్బందులు పడుతుంటే, అంబులెన్సులు గేటు అవతలే ఆగి ప్రాణాలు పోతుంటే జితేందర్‌రెడ్డి చొరవతో ఆనాడు కేంద్ర ప్రభుత్వం అప్పన్నపల్లి వద్ద ఆర్‌వోబీ నిర్మాణానికి నిధులు కేటాయించిందన్నారు. కానీ భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 80శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని అయితే అగ్రిమెంట్‌కే పరిమితమైందే తప్పా నయా పైసా ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్‌వోబీ 16కిలోమీటర్ల మేరకు రూ.249 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే 2021లో పూర్తి కావాల్సిన బ్రిడ్జి పనులు ఇంకా పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇది గమనించిన కేంద్రం ఆర్‌వోబీ నిర్మాణానికి 100శాతం నిధులు కేంద్రమే మంజూరు చేస్తుందన్నారు. ఇది త్వరలోనే కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అంతకముందు జడ్చర్ల ఫ్లై ఓవర్ వద్ద కౌన్సిలర్ రాజు, నియోజకవర్గ నాయకురాలు బాలత్రిపుర సుందరి, మహిళా మోర్చా నాయకురాలు సాహితిరెడ్డి కలిసి బండి సంజయ్, శాంతి కుమార్‌ను గజమాలతో సన్మానించారు. వారివెంట బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబహ్మాచారి, నాయకులు ప్రేమేందర్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్,అంజి తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్‌కు ర్యాలీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు

- 2021లోనే జడ్చర్ల, మహబూబ్‌నగర్ ఆర్‌వోబీ పూర్తవ్వాలి
- అగ్రిమెంట్‌కు పరిమితమై మ్యాచింగ్ నిధులు ఇవ్వని కేసీఆర్
- మరుగుదొడ్లు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలకు కేంద్రమే నిధులిస్తున్నది
- మేమిస్తున్నాం అంటూ బొమ్మలు, రంగులు వేసుకుంటున్నరు
- త్వరలోనే ఆర్‌వోబీ ప్రారంభిస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఆల



**మూసపేట,జనవరి 23 ప్రభాతవార్త :** మూసపేట మండలంలోని దాసర్‌పల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య తండ్రి భీమన్నకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ. 60 వేల చెక్కును సోమవారం లబ్దిదారునికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో దాసర్‌పల్లి సర్పంచ్ భాస్కర్‌గౌడ్, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మి నరసింహయాద్, మండల వైస్ ఎంపిపి రవిందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవం...



**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది దేవస్థానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరిదేవి దేవస్థానంలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని అర్చకుడు హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో దేవస్థానంలో అచారం ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కుంకుమార్చన, లలిత సహస్రనామపారాయణం తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్వచ్ఛందంగా గుద్దేటి హేమలత,నాగేశ్ ప్రసాదనైవేధ్యాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి మేడిశెట్టి సంధ్య,అరవింద్‌లు కూడ సహకరించారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవస్థానం ఛైర్మెన్ కల్వకున్నయ్యశెట్టితో పాటు ఆర్యవైశ్య మహిళలు,భక్తులు తదితరులు కోరారు.

## చింతల ఆంజనేయ రామలింగేశ్వర దేవాలయంలో శివస్వాముల నూతన కమిటీ ఎన్నిక..



**వనపర్తి టౌన్,జనవరి 23 ప్రభాతవార్త :**వనపర్తి జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ రామలింగేశ్వర దేవాలయంలో జిల్లా శివస్వాముల దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నూతన శివ స్వాములు సమక్షంలో నూతన కమిటీని నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బి.శ్రీశైలం గురుస్వామి మాట్లాడుతూ శివదీక్ష స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగించుటకు నూ తన కమిటీ నియామకం జరిగిందని సూచించారు. చింతలహనుమాన్ ఆలయంలో శివమాల దీక్షలతో పాటు నిత్య పారాయణ కార్యక్రమాలతో దీక్ష ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు జరుగుతున్నా యని తెలిపారు. సేవా సమితి నూతన అధ్యక్షులుగా బి.శ్రీశైలం, ప్రధానకార్యదర్శులె బి.పరుశు రాం, ఎ.ఆంజనేయులు, కోశాధికారి బోయ మురళి, ఉపాధ్యక్షులు గోకం శాంతి, వి.రామస్వామి, ఎద్దుల రవి, గౌరవ అధ్యక్షులు ధర్మయ్య, ఆర్.బాలు, గౌరవ సలహాదారుడు నాశనల్లి శ్రీనివాసులు, అంజి, ప్రచార కార్యదర్శులు వి.భానుప్రకాష్, మల్లిరెడ్డి, కార్యదర్శుఉలు వెంకటస్వామి, టి.శంకర్, అశ్విని శివ, శాఖాపూర్ కృష్ణ, కార్యవర్గ సభ్యులు గోకం నవీన్, ఉంగ్లం భాను, చంటి, కొమ్ము శంకర్, ఉందెకోటి రఘు, గుణశేఖర్, శ్రీకాంత్, మొబైల్ రవి, వి.రామన్‌గౌడ్, రాజా గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా శివ సేవా సమితి నిర్వాహకుతులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ గ్రామ స్థాయి బూత్ కమిటీల ఎన్నికల...



**వనపర్తి టౌన్,జనవరి 23 ప్రభాతవార్త :**చిట్యాల గ్రామంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సర్పంచ్ ఎద్దుల దేవేందర్ అధ్యక్షతన మండల ఇన్చార్జి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ల సమక్షంలో 87,88,893 సక్రియ పోలింగ్ బూత్ కమిటీలను నియమించడం జరిగింది. 87వ పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు క్యాదగిరి ప్రదీప్ కుమార్, ఉపా ధ్యక్షులు దేశినేని భాస్కర్ రావు, శ్రీపతిజ్ఞానేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసులు, సిరి యాల శ్రీనివాసులు, 88వ పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు చెంబుల రమేష్, ఉపాధ్యక్షులు కృష్ణ మోహన్, తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి పెద్దవిష్ణు, కార్యదర్శులు పరమేశ్వర్, నరేష్, 89వ బూత్ కమిటీ అధ్యక్షుడు జంగిడి యాదగిరి. ఉపాధ్యక్షుడు మోడల వెంకట్‌సాగర్, పెద్దిశేఖర్, ప్రధాన కార్యదర్శి మండ్ల వెంకటేష్, కార్యదర్శులు పెద్ద ముక్కుల వెంకటేష్, కార్యదర్శులు పెద్ద ముక్కుల వెంకటేష్, కావలి నరసింహ లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి పూర్తి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కాటమణి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి..

**జల్లాఘణపురం,జనవరి 23 ప్రభాతవార్త :**మండల పరిధిలోని దొంతికుంట తాండాలో గల మోడల్ స్కూల్ లో ప్రవేశాల నిమిత్తం ఫిబ్రవరి 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ వాణికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్లో ప్రవేశానికి అడ్మిషన్ టెస్ట్ ఏప్రిల్ 16వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశించడానికి 100 సీట్లు ఉన్నాయని అన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఉదయం 10గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16వ తేదీ మధ్యహ్నం 2గంటలకు నిర్వహిస్తామన్నారు. మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష కేంద్రం ఉంటుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అంతర్జాలంలో ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని అన్నారు. మోడల్ స్కూల్‌లో చదవాల్సిన విద్యార్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి...



**జల్లాఘణపురం,జనవరి 23 ప్రభాతవార్త :**మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏబీవీపీ మండల అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర ఉద్యమంలో దేశానికి సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం ఒకొక్కరు ఒక పంతాను ఎంచుకున్నారని సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. నేటి యువత సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని పునికి తెచ్చుకోని దేశ అభివృద్దిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పురుషోత్తం ముదిరాజు, పాఠశాల ఉపాధ్యాయురాలు శోభ, సామాజిక కార్యకర్త గోపి, మధు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



**లలితా పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ...** వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ స్కూల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యొక్క జీవిత చరిత్ర చిన్నారులు చాలా చక్కగా ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ నేతాజీ ఒడిస్సాకు చెందిన రాజకుంటలో పుట్టిన వాడని, బ్రిటీష్ వారిపై యుద్ధం ప్రకటించి యుద్ధం ద్వారా స్వతంత్రాన్ని పొందాలని ఆయన చాలాసార్లు ప్రయత్నం చేశాడు. పువ్వు పుట్టగానే పరమళిస్తుంది అన్నట్లుగా మేధావులు కూడా విద్యార్థి దశలోనే తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారని నేతాజీ కూడా విద్యార్థి దశలోనే చురుకైనవాడని దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,దుర్గ,ప్రశాంతి,లలిత,వరలక్ష్మి,పుష్పలత, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**మొదటిపేజీ తరువాయి భాగం...**

లేవని కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సంక్షేమ పథకాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడడం ద్వారా ప్రతిగ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇల్లు లేకుండా నిరుపేదలై సొంత జాగా ఉన్న ప్రతిఒక్కరికి ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయల పథకాన్ని రాష్ట్రం త్వరలోనే తీసుకొస్తుంది తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు,జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్,ఎంపిపి గుపని కళావతి కొండయ్య, తహసిల్దార్ మంజుల, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల సింగిల్‌విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, సంకలమద్ది సర్పంచ్ దేవరకొండ స్వరూప, దాసరిపల్లి సర్పంచ్ భాస్కర్‌గౌడ్, తుంకిల్‌పూర్ సర్పంచ్ లక్ష్మణ్, పోల్కంపల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు కోట్లరవి, బైకని మధు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో కొనసాగుతున్న శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలు..

**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి అష్టమవార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం కూడ ఘనంగా కొనసాగాయి. ఉత్సవాలలో భాగ ంగా విఘ్నేశ్వరపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ నెల 22న అమ్మ వారి బ్రహ్మోత్సవాలను దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ నెల 24 వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాల చివరిరోజు మహబూబ్‌నగర్ కు చెందిన హరిబాబు కుటుంబసభ్యుల అధ్వర్యంలో భక్తులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు.

**ఘనంగా సామూహికకుంకుమార్చన పూజ..**

శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవరోజు అమ్మవారి సన్నిధిలో శ్రీ కనకదుర్గాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రెండవరోజు అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పుణ్యాహవచనం,పంచగవ్యప్రాశన,గోపూజ.సమస్రనామార్చరన,మండపారాధన,అంకురార్పణం,ధ్వజారోహణం,అగ్నిమథనం,గణపతిహోమం,వాస్తుహోమం,నీరాజనం,మంత్రపుష్పం,దర్బారుసేవ తదతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో



లక్ష్మీపల్లిలో కనకదుర్గామాత అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న పురోహితుడు

పాటు గ్రామస్థులు,పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.అలాగే సాయిహోమం,నవగ్రహహోమంలతో పాటు ఆంజనేయస్వామి,సుబ్రమణ్యస్వామి,రుద్రహోమాలు,నీరాజనం,మంత్రపుష్పములు తదతర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులు,దేవస్థానం కమిటి సభ్యులు తెలిపారు. కావున అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని



లక్ష్మీపల్లిలో శివలింగానికి జలాభిషేకం నిర్వహిస్తున్న మొసలి ప్రతాప్‌రెడ్డి

వారు కోరారు.

**నేడు శాంతికళ్యాణం..**

దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి అష్టమవార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారి శాంతికళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే అమ్మవారి ఉయ్యాలసేవ,నీరాజనం,పల్లకిసేవ,పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులు తెలిపారు.

# ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు...



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జనవరి 23 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చీర్ల చందర్ సు భాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయన మా ట్లాడారు. భారత స్వతంత్ర సమరయోధుల్లో అలుపెరగని పోరాటం తో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో మాతృభూమి సేవకు తన జీవితా న్ని అంకితం చేసిన మహనేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలి పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్, న్యాయవాది మైనార్టీ జిల్లా అధ్యక్షులు కమ్మర్ మియా మైనార్టీ పట్టణ అధ్యక్షులు అనీస్, కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, సమ్మద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబ, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డి నేటర్ డి.వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు మన్యంకొండ, సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు జాన్ నరసింహ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్య క్షుడు చరణ్, మన్యం యాదవ్, మెంటపల్లి రాములు, బాలరాజు, ఎల్లన్న, అబుద్దాల్లా, వీణచారి, వెంకటేశ్వర్ రెడ్డి, బాలరాజు గౌడ్, తిరుపతయ్య, రవి సాగర్,శేఖర్, నరేష్, నాగార్జున, కార్తీక్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**యువతకు స్ఫూర్తి నేతాజీ ..**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భారతసమరయో ధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని టీజేఏసీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ అజాద్ హిందూ ఫౌజు దళపతి నేతాజీ అఖండ భారతి కన్న మరో శివాజీ స్వాతంత్ర సమరయో ధుడు దేశ స్వాతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన మరో శివాజీ యువ భారతానికి ఆదర్శంగా నిలిచిన భారత జాతీయవాది స్వాతంత్ర పోరాటంలోనూ కాంగ్రెస్ నాయకత్వంలోనూ ఎనలేని సేవలు చేసిన పోరాటపటిమ కలిగినటువంటి దిగ్గజం బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై రాజీలేని పోరాటం జరిపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం 11సార్లు జైలు జీవితం అనుభవించిన దళపతి నేతాజీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని నేత సుభాష్ చంద్రబోస్ స్థాపించాడని అన్నారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టవచ్చునని నమ్మిన ధీశాలి అతడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవిశ్రేష్టుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, కవి గాయకుడు విభూది ఈశ్వర్, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు కోనింటి వెంకటేశ్వర్లు, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు, వాల్మీకి ఐక్యపోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పరమేశ్వరచారి, జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు సత్యం చారి, మధావాచారి, నాగరాజు చారి తదితరులు పాల్గొన్నారు.

**హిందూవాహిని ఆధ్వర్యంలో ...**

వనపర్తి పట్టణంలో మెడికల్ కాలేజీ రోడ్ సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో హిందూవాహిని ఆధ్వర్యంలో 126వ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని పట్టణ అధ్యక్షులు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక భారతస్వాతంత్ర సమరయోధుడు ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరు అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్దిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోసుమాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయయులను ఈ దేశం నుండి తరిమికొట్టవచ్చు అని నమ్మి అది ఆచరణలో పెట్టినవాడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన గాంధీ సిద్దాంతం పరమైన అభిప్రాయాల భేదాల వల్ల ఆ పదవికి రాజీనామా చేసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కోకన్వీనర్ నందు,శరత్, పవన్, మూర్తి, యువరాజు, హర్ష, చరణ్, వినయ్, రాహుల్, అర్జున్, యది, తదితన హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటినుంచి పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు..

**26న రథోత్సవం, ఆంధ్ర కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల రాక .. ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

**ధరూర్,జనవరి 23 ప్రభాతవార్త :** భక్తుల కొంగు బంగారంగా కొలవబడుగూ, కోరిన కోర్కెలు తీర్చే పెద్దచింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుంచి 31 వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేసి భక్తుల వసతుల కల్పన ఏర్పాట్లను చేపట్టారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ వాసులేకాక ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు తీర్చుకుంటారు. వారం రోజులపాటు జరిగే ఉత్సవాలకు సంబంధించి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే భక్తులు స్వామివారికి తలనీలాలు, దాసంగ నైవేద్యాలు, కాయ కర్పూరాలతో తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు వసతి సౌకర్యం, క్యూలైన్ల ద్వారా దర్శన సౌకర్యం వంటి ఏర్పాట్లు అధికారులు చేపట్టారు. ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 24న ఉత్సవాల అంకురార్పణ, ధ్వజారోమణం, 25న తెప్పోత్సవం, పల్లకిసేవ, ప్రభోత్వసం, 26న గురువారం రథోత్సవం, 27న ప్రభోత్సవం, 28న అవభృతస్నానము, 29న భీష్మాష్టమి, 30న మధ్యనవమి, 31న పల్లకిసేవ, స్వస్తివచనముతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఛైర్మన్ శేషగిరిరావు, ఈఓ కవితలు తెలిపారు.



ఆంజనేయస్వామి ఆలయం (ఇన్‌సెట్లో) స్వామి విగ్రహం

# మండల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు ప్రారంభం..

**మద్దతు తెలిపిన జిల్లా బిజెపి నేత ఎంపి వెంకటేష్**

**కోయిల్‌కొండ,జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి నేతలు ఎం. రామునాయక్, వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దస్తగిరి, రవినాయక్ సోమవారం గార్లపాడు గ్రామస్టేజీ దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షలకు జిల్లా బిజెపి నేత, న్యాయవాది ఎంపి వెంకటేష్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. ఉద్యమాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చన్నారు. 44 గ్రామ పంచాయతీలుగా ఉన్న కోయిల్‌కొండ మండలం అతిపెద్ద మండలంగా ఉందన్నారు. దీంట్లో సగభాగం గ్రామాలను కలిపి గార్లపాడును నూతన మండలంగా ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. గార్లపాడు మండలంగా ఏర్పడితే ప్రభుత్వ కార్యాలయాలన్ని వస్తాయన్నారు. దీంతో గార్లపాడు గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని ఇవ్వడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలు ఆంజనేయులు, వెంకటేష్, సర్పంచ్ రెడ్యానాయక్, డిప్యూటి సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రాజు,రవి,నారాయణ, మహేష్ యాదవ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాది ఎంపి వెంకటేష్

# కెటిఆర్ సభను విజయవంతం చేద్దాం

**కోయిల్‌కొండ,జనవరి 23 ప్రభాతవార్త :** నేడు నారాయణపేట నియోజకవర్గంలో తలపెట్టిన రాష్ట్ర మంత్రి కెటిఆర్ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం శేరి వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. నారాయణపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు రాష్ట్రమంత్రి అయిన కెటిఆర్‌ను నారాయణపేటకు తీసుకు రావడం జరుగుతుందన్నారు. కెటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, మోదీపూర్ సర్పంచ్ బి.రవి, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు ఎ. శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



నారాయణపేట సభకు తరలివెళ్తున్న దృశ్యం

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 14 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ. 7069 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6950 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**మూసపేట,జనవరి 23 ప్రభాతవార్త :** మూసపేట మండల కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు బలేనవీన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి హర్షద్, మాజీ అధ్యక్షుడు శెట్టిశ్రవణ్, కావలి నారాయణ, శేఖర్, ఎండి సలాం, అన్వర్, గాండ్ల ప్రసాద్, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణాల పనులకు ముమ్మరంగా విరాళాల సేకరణ

**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్రలో దేవాలయాల నిర్మాణపనులకోసం సోమవారం ముమ్మరంగా విరాళాలను సేకరించారు. స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యదేవస్థానం, శివాలయాలలో శిఖరములు, పలు పనుల పునర్మిణాల పనులు చేపడుతున్నారు. దీనికి గాను పట్టణంలో ఈ విరాళాలను గత కొన్ని రోజులుగా గ్రామ పెద్దలు సేకరిస్తున్నారు. అందులో భాగంగానే ఈ విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా చాలా మంది పట్టణవాసులు విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,దేవస్థానం ఛైర్మెన్,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సుభాష్ చంద్రబోస్ జయంతి

**అలంపూర్,జనవరి 23 ప్రభాతవార్త :** అలంపూర్ మున్సిపాలిటీ బ్రాహ్మణ వీధిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నూతన విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం, జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరితా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పిల్లల పార్కు ప్రారంభం



పిల్లల పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** వట్టెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పిల్లల పార్కును ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ నిధుల నుండి, సందడి కిష్టమ్మ రాఘవరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆర్థిక సాయంతో పలు ఆట వస్తువులతో ఏర్పాటు చేయబడిన పార్కును ప్రారంభోత్సవం చేసిన అనంతరం కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పార్కులో మిగతా పనులకు, అభివృద్ధికి తన నిధుల నుండి మరో మూడు లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ సందడి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అమృత్‌రెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ పర్వతాలు, రాగి మధుసూదన్‌రెడ్డి, కొమ్ముల చిన్న నిరంజన్, నీల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని ఎమ్మెల్సీ సందర్శించి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## పాత పెన్షన్ స్థానంలో కొత్తవారికి అవకాశం

**వెల్దండ, జనవరి 23 ప్రభాతవార్త:** పాత పెన్షన్ స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ మోహన్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా ఫించన్లు పొందుతున్న భర్త మృతి చెందితే ఆయన స్థానంలో మృతుడి భార్య ధరఖాస్తుకు పెన్షన్ చేసుకోవచ్చునని, పెన్షన్‌దారుడి మరణ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, కొత్తవారి యొక్క ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లను కార్యదర్శులకు అందించాలన్నారు. మరిన్ని వివరాల కొరకు మండల ఎంపీడీఓ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం



బాధితురాలు రేణుకకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితురాలు జుర్రు రేణుక శ్రీశైలంలకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని మహాదేవునిపేట గ్రామానికి చెందిన బాధితురాలు సోమవారం పరామర్శించి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, ఛైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజ్‌గౌడ్, ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ముడావత్ రామునాయక్, నాయకులు రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జుర్రు కృష్ణ ఉన్నారు.

## నేడు తుల్జాభవాని ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** ఈనెల 24న తండాలోని గిరిజన కుటుంబాలు సామూహికంగా మాతాశ్రీ తుల్జాభవాని మాత ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ముడావత్ సాలెమ్మ, గిరిజన నాయకుడు ముడవత్ గోవిందనాయక్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన తుల్జాభవాని మాతాకు ప్రత్యేకంగా అన్ని కుటుంబాల వారు తండాలో ప్రత్యేక తుల్జాభవాని పూజలు గిరిన సంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లోని గిరిజన మహిళలు, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. గిరిజనుల అధిక సంఖ్యలో పాల్గొని మాతాశ్రీ తుల్జాభవాని కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్, ఆర్థిక సహాయం అందజేత



**వెల్దండ, జనవరి23, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నాగురావుపల్లి తాండకు చెందిన యువకులకు, విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్‌ను ఫౌండేషన్ సభ్యులు రమేష్‌గౌడ్, మల్లేష్, జగన్‌లు అందించారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ యువతకు వెన్నుదన్నుగా ఐక్యత ఫౌండేషన్ నిలుస్తుందన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థికసహాయాన్ని బాధితులు రమేష్‌నాయక్, కొండలు, జగన్‌లతో పాటు గ్రామస్తులు అందించారు. కార్యక్రమంలో దువ్వాసి రామస్వామి, బాలస్వామి, శ్రీకాంత్, అంజితో పాటు తదితరులు ఉన్నారు.

## సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**వీపనగండ్ల, జనవరి 23 ప్రభాతవార్త:** సదరం సర్టిఫికేట్ పొందని కొత్తవారు రెన్యూవల్ చేసుకోని వారు మీ సేవ కేంద్రంలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఎంపీడీఓ కతలప్ప ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవ కేంద్రంలో మీకు సూచించిన తేదీల్లో వనపర్తి జిల్లా దవఖానాలో వికలత్వ పరీక్షలు చేయించుకోని సరిఫికేట్లు పొందాలని సూచించారు. పరీక్ష కోసం వెళ్లేటప్పు ఆధార్ కార్డు, కరోనా నిబంధనలు పాటించాలని తెలిపారు.

## గంధం చిన్నబాలయ్య మానవతావాది

**వనపర్తి టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:** దళితుడైన గంధం చిన్నబాలయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా అనాధ చేయూత ఆశ్రమంలోని సోమవారం ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గంధం చిన్న బాలయ్య చేసిన సేవలను విద్యా, సామాజిక తదితర సేవలను కొనియాడారు. ఆపదలో ఎవరైనా ఉంటే వారిని అక్కున చేర్చుకోని నేనున్నానంటూ తన వంతు ఆర్థిక సహాయం అందించే వాడని గుర్తు చేశారు. అనంతరం వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. అంతకుముందు గంధం చిన్న బాలయ్య స్మారక సభ ఏర్పాటులో పాటలో పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ విజేత నందిని (తెలుగువాడ స్కూల్) కి రూ.1వెయ్యి, ద్వితీయ విజేత భవ్య శ్రీ(తెలుగువాడ) రూ.500, తృతీయ విజేత ఉజ్మ ఇక్ర గ్రామర్ హైస్కూల్ రు.300 ల బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, సింగర్ రామాకాంత్, రాములు, శంకర్‌గౌడ్, జనజ్వాల, రాధాకృష్ణ, గంధం నాగరాజు, డి.బాలరాజు, రాజ్ కుమార్, గంధం కృష్ణయ్య, జి.చిన్న, వినోద్, పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి

**◆నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధికారులు కృషి చేసి అధిక ప్రాధాన్యతనిచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 27 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ స్వీకరించారు. ఫిర్యాదును స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలపై వచ్చిన 100 ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే ధరఖాస్తుదారుని ముందే నేరుగా పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని, సంబం ధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికా రులు తదితరులు ఉన్నారు.



ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

# 100కు పైగా ప్రజా సంఘాలతో స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ ఏర్పాటు

**వనపర్తి టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ బొల్లి ఆదామ్ రాజ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, అచలపక్ష ఐక్యవేదిక, ఐద్వా సంఘం, ప్రజా సంఘాలు, టీచర్ల యూనియన్ లు, అభ్యుదయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బొల్లి ఆదామ్ రాజ్ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో 100కు పైగా ప్రజా సంఘాలతో ఏర్పడ్డ స్వేచ్ఛ జెయింట్ ఆక్షన్ ఏర్పడిందని అన్నారు. స్వేచ్ఛ జేఏసీ కమిటీ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, న్యాయపరంగా స్వేచ్ఛగా జీవించాలని వ్యక్తులపై జరుగుతున్న దాడులను, బెదిరింపులను ఖండిస్తూ సాటి మనిషిని గౌరవించే విధంగా నడుచుకోవాలని, రాజ్యాంగం ఇచ్చిన బావ ప్రకటన స్వేచ్ఛ అందరికి ఉందని అన్నారు. తమ స్వేచ్ఛ అందరిని గౌరవిస్తూ ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేయకుండా, బెదిరింపులకు గురి చేయకుండా తప్పు ఒప్పులను మనందరం మనుషులం మనిషి జాతికి చెందిన వాళ్లం కాబట్టి ఒకరిపై ఒకరికి గౌరవం ప్రేమ, ఆప్యాయతతో కలిసి జీవించాలని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి ప్రజల అభివృద్ధి కొరకై పని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బానాస జిల్లా కార్యవర్గ సభ్యులు డేవిడ్ రాజ్, అచలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్చార్జ్ గంధం లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, పాన్‌గల్ మండల సీపీఎం కార్యదర్శి దేవేందర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ఐద్వా నాయకురాలు సాయిలీల, సీఐటీయు కన్వీనర్ గోపాలకృష్ణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స కమిటీ సభ్యులు గంధం నాగరాజు, రైతు సంఘం నాయకులు మెంటెపల్లి రాములు, డీవైఎఫ్ఐజిల్లా కన్వీనర్ మహేష్, ఎమ్మెస్పీ జిల్లా కోఆర్డినేటర్ మంద నరసింహ, కెవిఎన్‌పీఎస్ జిల్లా కన్వీనర్ ఇ.గోవింద్‌లు మాట్లాడుతూ స్వేచ్ఛ జేఏసీ పిఅభినందిస్తూ జరుగుతున్న దాడులను బెదిరింపులను ఖండిస్తూ ఇలాంటి వారిప చర్యలు తీసుకోవాలని చెప్పి చట్టాలను న్యాయాలను రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా సెక్రటరీ ఆంజనేయులు, సీపీఎం నాయకులు ఎం.మన్యం, సీఐటీయు జిల్లా అధ్యక్షులు మందరాజు. బీఎస్పీ నాయకులు రాములు, కురుమన్న, లోక్సాత్త నాయకులు రాజకుమార్ కెవిపిఎస్ నాయకులు గట్టయ్య, వైసీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కెవిపిఎస్ నాయకులు ఆదిస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.



కలెక్టర్ కి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

# జననం తప్ప మరణం లేని యోధుడు

**◆కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం**

**కల్వకుర్తి, జనవరి23, ప్రభాతవార్త:** జననం తప్ప మరణం లేని యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని 3వ వార్డులో కంటి వెలుగు పరీక్ష కేంద్రం వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనిక్విలాల్ జిందాబాద్ అంటూ భారతమాత దాస్యశృకళాలు తెంపారని, ధృడ సంకల్పంతో భారతదేశ యువకులతో విప్లవాన్ని తయారు చేసి ఆజాద్ హింద్ పేరు పెట్టి అంతర్జాతీయ మద్దతు సంపాదించారన్నారు. ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి ఇండియన్ నేషనల్ ఆర్మీని ఏర్పాటు చేసి మీరు నాకు రక్తమివ్వండి..నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానంటూ నేతాజీ ప్రదర్శించిన ధైర్య సాహసాలు యువతను సైన్యంలో ప్రేరేపించారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉధృతం చేసి ఆంగ్లేయులను తరిమి కొట్టిన వీరుడు అని కొనియాడారు. విద్యార్థులకు, యువతకు నేతాజీ మార్గదర్శి అని, ఇలాంటి గొప్ప దేశ భక్తులు పుట్టిన గడ్డపై మనం పుట్టడం అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రవి, రఘురాములుగౌడ్, ఆంజనేయులు, భాస్కర్‌రెడ్డి, జ్యోతి, కమీషనర్ ఆశ్రిత్‌కుమార్, వెంకట్రా ములు, ఏఈ శివకృష్ణ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

**నేతాజీ ఆశయ సాధనలో ముందుకు సాగుదాం:** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నేతాజీ సుభాష్ చంద్రబోసు కీలక పాత్ర పోషించారని ఏసీ రాజశేఖర్‌రావు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని డీఈఓ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గంలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని, స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ చంద్రబోసు చెరిగిపోని ముద్ర వేసుకున్నారన్నారు. సుభాష్‌చంద్రబోస్ అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరిరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీ అహింస ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించదని నమ్మిన సుభాష్‌చంద్రబోసు ఆయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చని నమ్మి ఆ ఆచరణను అమలులో పెట్టిన మహానీయుడని ఆయన అని కొనియాడారు. నేతాజీ ప్రదర్శించిన సహసాన్ని, త్యాగనిరితిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, కార్యాలయ అధికారులు తదితరులు ఉన్నారు.



నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# నేతాజీ ఆశయ సాధనలో ముందుకు సాగుదాం!

**- కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

**కల్వకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నేతాజీ సుభాష్ చంద్రబోసు కీలక పాత్ర పోషించారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం నేతాజీ 126వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని నేతాజీ భవన్‌లో నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శాంతి మార్గంలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని, స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ చంద్రబోసు చెరిగిపోని ముద్ర వేసుకున్నారన్నారు. సుభాష్‌చంద్రబోస్ అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరిరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీ అహింస ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించదని నమ్మిన సుభాష్‌చంద్రబోసు ఆయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చని నమ్మి ఆ ఆచరణను అమలులో పెట్టిన మహానీయుడని ఆయన అని కొనియాడారు. నేతాజీ ప్రదర్శించిన సహసాన్ని, త్యాగ నిరితిని స్మరించుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసానిజనార్ధన్‌రెడ్డి, కొప్పులప్రమోద్ కుమార్, దాచేపల్లి శ్రీనివాస్, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల దామోదర్‌రెడ్డి, బృంగి ప్రవీణ్‌కుమార్, బృంగి శ్యాం, వెంకట్‌రెడ్డి, కుడుముల భాస్కర్‌రెడ్డి, వర్కాలభాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, సంఘంసభ్యులు తదితరులు ఉన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట బిల్డింగ్ వర్కర్ల ధర్నా

**పెబ్బేరు, జనవరి 23 ప్రభాతవార్త:** జనవరి 27న కలెక్టర్ కార్యాలయం దగ్గర బిల్డింగ్ ఆధార్ కంస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, సీఐటీయు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు కోరారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలో బిల్డింగ్ ఆధార్ కంస్ట్రక్షన్ వర్కర్స్ కమిటీ సమావేశం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడెతే రాష్ట్ర న రపభుత్వం బిల్డింగ్ వర్కర్స్‌కు మోటార్ సైకిల్ ఇస్తామని హామీ ఇచ్చారని నేటికి అమలు కాలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్‌కి సంబందించిన పెండింగ్ క్లైయిమ్స్ పరిష్కరించి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డులో కమిటీని నియమించాలని చెప్పారు. బిల్డింగ్ వర్కర్స్‌కు ఇల్లులేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికునికి సంక్షేమ బోర్డు నుండి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న కలెక్టర్ కార్యాలయంలో ధర్నా ఉంటుందని పెబేంబరు మండలంలోని అందరు బిల్డింగ్ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయు పెబ్బేరు మండల కన్వీనర్ శాంతమూర్తి, గుమ్మడం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గోవిందు, సూగూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు స్వామి, కోశాధికారి రమేష్, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, బిల్డింగ్ కార్మికులు బి.వెంకటయ్య, జి.గోవిందు, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిల్డింగ్ ఆధార్ కంస్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

## గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వెల్దండ, జనవరి 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణను గౌడ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్‌తో కలిసి శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, గౌడ సోదరులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజుగౌడ్, నాయకులు విష్ణుగౌడ్, శ్రీనుగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, మట్ట కృష్ణయ్యగౌడ్, భీమయ్యగౌడ్, చక్రవర్తిగౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, బాలస్వామిగౌడ్, సాంబయ్యగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, మదన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగయ్యగౌడ్ ఉన్నారు.



గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం

**■దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



ఎమ్మెల్యే ఆల సమక్షంలో పార్టీలో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన దేవరకద్ర కార్యకర్తలు

**దేవరకద్ర, జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణంలోని వివిధ ప్రార్టీలకు చెందిన దాదాపు 100 మంది కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక 5,6 ఎస్సీ వార్డులకు చెందిన బిజెపి, కాంగ్రేస్ పార్టీలకు చెందిన వీరంతా అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే ఆల క్యాంపస్ కార్యాలయంలో మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో పార్టీలో కలిసిన వారందరికి ఎమ్మెల్యే ఆల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల మాట్లాడారు. పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన చాలామంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, నాయకులు కొండ శ్రీనివాసరెడ్డి, ఉప్పరి సత్యం, బైండ్ల రాములు, బాల్‌రాజ్, యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం సహాయ నిధి చెక్కులను అందిస్తున్న జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్

**అడ్డాకుల, జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంఅడ్డాకల్ మండల కేంద్రంలో పొన్నకల్ గ్రామ అనుసంధాన గ్రామం దుబ్బపల్లె గ్రామానికి సంబంధించిన నాగిరెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. తదనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సర్పంచ్ ల సఘం అధ్యక్షులు జయన్న గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చక్రధర్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, మండల పార్టీ యూత్ అధ్యక్షులు బాల్‌రాజ్, తెరాస పార్టీ మండల కోఆప్షన్ సభ్యులు కాజాగోరి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే



స్పృహ తప్పి పడిపోయిన వ్యక్తితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అలంపూర్, జనవరి 23 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని తన పర్యటనలో భాగంగా అలంపూర్ పట్టణానికి వెళ్లే మార్గంలో అలంపూర్ చౌరస్తాలో దాటిన తర్వాత ఒక వ్యక్తి కర్నూల్ జిల్లా దేవమాడ గ్రామానిక చెందిన శ్రీరామచంద్రుడు బైక్‌పై వెళ్లేక్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి ఉండగా గమనించిన ఎమ్మెల్యే అబ్రహం తన వాహనాన్ని ఆపి తనతో మాట్లాడి అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆవ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించమని అలంపూర్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మహేష్‌నాయుడుకు తెలిపారు.

## స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటో బోల్తా

**అలంపూర్, జనవరి 23 ప్రభాతవార్త:** అలంపూర్ మండలం ర్యాలంపాడు బ్రిడ్జి సమీపంలో బడి పిల్లలతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. అలంపూర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులతో వెళ్తున్న ఆటో బ్రిడ్జి దాటిన తర్వాత ముందుగా వెళ్తున్న బైక్ సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో సుమారు 15 మంది దాకా పిల్లలు ఉన్నారు. ఇందులో ఆరుగురికి గాయాలయ్యాయి. అక్కడ ఉన్నవారు వెంటనే స్పందించి విద్యార్థు లను అలంపూర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.



గాయపడిన విద్యార్థినిలు

## పెబ్బేరులో ఆకస్మికంగా పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**పెబ్బేరు, జనవరి 23 ప్రభాతవార్త:** అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ సోమవారం పెబ్బేరు పురపాలక సంఘంలో ఆకస్మికంగా పర్యటించారు. ఇందులో భాగంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి జాతర విశేషాలు తెలుసుకున్నారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం హరితహారంలో భాగంగా నర్సరీలలో మొక్కలను పర్యవేక్షించారు. 1వ వార్డులో కంటి వెలుగు పరీక్ష క్యాంప్ ను సందర్శించి అక్కడ సిబ్బందితో సమీక్షించి మొబలైజేషన్ 100% చేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, ఎఈ రమేష్ నాయుడు, మేనేజర్ కెఎన్ గణేష్ బాబు, అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, డా.రాకేష్ రెడ్డి, డా.వినీలా, ఏఎన్ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**వెల్దండ, జనవరి23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం వాసవీమాతా ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య, వాసవీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు బాదం పాండు సక్కుభాయి, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, సభ్యులు పూరి రమేష్, రాఘవేందర్, మిర్యాల రాజయ్య, సైదులు, పూరి శివకుమార్, సంతోష్, కిరణ్, విజయలక్ష్మి, జ్యోతితో పాటు తదితరులు ఉన్నారు.



## ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులైనా ఒకే విధంగా పోలీస్ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్‌కుమార్



గద్వాల టౌన్,జనవరి 23 ప్రభాతవార్త : శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని, ఎలాంటి స్థాయిలో ఉన్నవారికైనా ఒకే విధమైన పోలీస్ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన 9 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సోమవారం అందిన ఫిర్యాదులలో భర్త వేదింపులకు సంబంధించి 1, భూ వివాదాలకు సంబంధించి 3, అమ్మాయి మిస్సింగ్‌కు సంబంధించి 1, ప్లాట్ ఆక్రమణకు సంబంధించి 1, ప్రార్థనా మందిరంలో మైక్ సౌండ్ ద్వారా న్యూసెన్స్ అవుతుందని 1 ఫిర్యాదు, ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

అడ్డాకుల,జనవరి 23 ప్రభాతవార్త: అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ లో పరీక్ష పే చర్చ నిర్వహించడం జరిగింది, పాల్గొన్న విద్యార్థులకు 1,2,3, బహుమతులు అలాగే టాప్ 10, టాప్ 25 ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పరీక్ష సమయంలో భయాందోళనలకు గురికావద్దని ఆత్మవిశ్వాసంతో పరీక్ష అంటే ఒక పండుగ వాతావరణంగా ఉండాలనే ఉద్దేశంతో పరీక్ష పే చర్చ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, హైస్కూల్ సిబ్బంది, కొత్త కృష్ణయ్య, రాఘవేందర్‌చ చంద్ర మౌళి, బుద్దన్న, శ్రీనివాస్, ఆనంద్, బాలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## కంటి వెలుగుతో సంపూర్ణ అంధత్వ నివారణ

ఖిల్లాఘణపురం,జనవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని సోలీపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగుతో సంపూర్ణ అందత్వ నివారణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కేంద్రాల్లో ఆధార్ కార్డు సహాయంతో పేరు నమోదు చేసుకోని కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఆధునిక మిషనరీ సహాయంతో గుర్తిస్తారని అన్నారు. దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలతో పాటు మందులు ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు కంటి సమస్యలను దూరం చేసుకోవాలని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే నినాదంతో సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో కంటి వెలుగు పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కొండలరావు, జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ పద్మశ్రీ బాలేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, వైద్యాధికారులు ప్రవీణ్ కుమార్, శరత్, కంటి వెలుగు వైద్యులు రామచంద్రారెడ్డి, ఆయేష్, నజ్జీయ్, మండల కోఆప్షన్ మెంబర్ పాష, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 200 మందికి కంటి పరీక్షలు : మండల వైద్యాధికారి

వీపనగండ్ల,జనవరి 23 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గోవర్దనగిరి గ్రామంలో 200మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందని మండల వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారుజ అందులో 118 మందికి కళ్లద్దాలె ఇవ్వడం జరిగింది. 26 మందికి కంటి శుక్లాలు ఉండడం వల్ల క్యాటరాక్ట్ ఆపరేషన్ అవసరమని గుర్తించడం జరిగింది. 200మందికి కళ్ల సమస్యలను గుర్తించి మందులు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి డా.వంశీకృష్ణ తెలిపారు.

## దివ్యాంగుల రిజర్వేషన్లపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే

కల్వకుర్తి, జనవరి23 ప్రభాతవార్త: అందుల దైవం లూయిస్ బ్రెయిలీ అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బ్రెయిలీ లిపి రూపకర్త లూయిస్ యొక్క జయంతి ఉత్సవాలునాగర్‌కర్నూల్ జిల్లా అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలీ భవనంలో ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అందులు కలిసి ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల సమస్యలపై మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్దన్, అక్షర ఎడ్యూకేషన్ సొసైటీ అధ్యక్షులు రాజేందర్,బ్లైండ్ అసోసియేషన్‌నాయకులు అర్జున్, వెంకటేష్, తిరుపతి, మహేష్, నాయకులు వెంకటేశ్వర్లు, సాంబయ్యగౌడ్, చెన్నకేశవులు, అర్జున్ ఉన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన కోయిల్‌కొండ

కోయిల్‌కొండ,జనవరి 23 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిల్‌కొండలో స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో సోమవారం గురుస్వామి హోటల్ యాదయ్య నేతృత్వంలో శివస్వాముల మహా పూజ కార్యక్రమం కన్నుల పండుగలా సాగింది. శివస్వాముల మహాపూజా కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామంలోని శివస్వాములతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శివస్వాములు పెద్ద ఎత్తున హాజరై మహాపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామివారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్దారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తి పాటలతో శివస్వాములు భజన కార్యక్రమాలు చేపట్టారు. శివస్వాముల మహాపూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. శివస్వాముల భక్తి పాటలతో కోయిల్‌కొండ స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతం శివనామస్మరణతో మారుమోగిపోయింది. కార్యక్రమంలో కనాయపల్లి గురుస్వామి శివకుమార్, శివస్వాములు జి. వీరేష్, బండి నరేష్‌కుమార్, పిట్లరాజు, ఎం.రవి, అజయ్‌కుమార్, కె. రవి, భూషణ్, ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి జడ్పీటిసి భూమిపూజ

ఇటిక్యాల,జనవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ పంచాయతీ దాని అనుబంధ గ్రామమైన కొత్త దేవరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరుకాగా ఆ నిధులతో సోమవారం మండల జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. కొత్త దేవరపల్లి గ్రామంలో స్మశాన వాటిక రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో కల్వర్టు నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరగా స్పందించిన జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి జిల్లా పరిషత్ నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేయించి కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశారు. నిర్మాణంలో నాణ్యత పాటించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సకాలంలో పూర్తి చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. స్థానిక గ్రామ సర్పంచ్ సంధ్య, ఉపసర్పంచ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రజియాబేగం, భారసా పార్టీ నాయకులు మహేందర్, తిమ్మారెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్‌ను పరిశీలించిన చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

జడ్చర్ల,జనవరి 23 ప్రభాతవార్త: బాదేపల్లి మార్కెట్ యార్డులో సోమవారం చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యాపారస్తులు ఖరీదుదారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేసినా సహించేది లేదన్నారు. రైతులు మార్కెట్‌లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కార్యాలయ సెక్రెటరీ నవీన్, డైరెక్టర్లు రాము, గోపాల్‌లు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ

కల్వకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఫోటో వీడియో గ్రాఫర్ అయ్యూబ్ కుటుంబాన్ని సోమవారం కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్ పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని ఓదార్పు నిచ్చారు. అనంతరం తన వ్యక్తిగతంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాలూకా డివిజన్ అధ్యక్షులు రంగనేని రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, తన్వీర్, హుసేన్, రియాజ్, గౌస్, వహిద్, ఫోటోగ్రాఫర్లు తదితరులు ఉన్నారు.

## నేతాజీ పోరాట స్ఫూర్తి విద్యార్థులు అలవర్చుకోవాలి

జడ్చర్ల,జనవరి 23 ప్రభాతవార్త : భారత స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని సోమవారం బాదేపల్లి నేతాజీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొరెపల్లి లక్ష్మి రవిందర్‌లు ఆ మహనీయునికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువ జన సంఘం అధ్యక్షులు, సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, సింగిల్ విండో ఛైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో: నిస్వార్థ దేశభక్తుడు, స్వాతంత్ర భారతవని తన స్వర్గమని చాటి చెప్పిన మహోన్నత త్యాగశీలి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కార్య దర్శి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, గుబ్బ కిషన్, ఉప్పు ఆంజనేయులు, గోవింద్ శ్రీనివాస్, పాపిశెట్టి శ్రీనివాస్, నర్సింహ్మలు, సదానందం, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

దేవరకద్రలో: దేవరకద్ర మండలం కౌకుంట్లలో సోమవారం నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలోని నేతాజినగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు,యవకులు,చిన్నారులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త: ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలు సమర్పించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మండల, గ్రామస్థాయిలో కూడా ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఈ సోమవారం 126మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, వీటిలో వ్యక్తిగత సమస్యలు, భూమికి సంబంధించిన విషయాలు, పెన్షన్లు, ఉద్యోగం, ఉపాధి కల్పన వంటి అంశాలపై ఎక్కువగా ఉన్నాయి. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బయోమెట్రిక్ అటెండన్స్ వేయడమే కాకుండా, స్థానిక సంస్థల కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులకు బయోమెట్రిక్ అటెండెన్స్ గుర్తింపు కార్డులను అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్, రెవెన్యూ కలెక్టర్ సీతారామారావు, జడ్పీ సీఈఓ జ్యోతి, డిఆర్‌డిఓ యాదయ్య, ఆర్డీఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సి న అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా అగ్నిమాపక శాఖ, జడ్చర్ల పోలేపల్లి సెజ్‌లోని ఎస్‌వికెఎం పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా అగ్ని ప్రమాదాల నివారణపై ఏర్పాటు చేసిన అగ్ని ప్రమాదాల నివారణ ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వంట గదులలో, ఫ్యాక్టరీలలో తదితర ప్రాంతాల్లో చోటు చేసుకుంటాయని, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా ఎలా నివారించుకోవాలో అగ్నిమాపక శాఖ ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించడం పట్ల ఆయన అగ్నిమాపక శాఖ సిబ్బందిని, ఎస్‌వికెఎం పాఠశాల విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్లలో వంటసోడా 4,5 కిలోలు సిద్దంగా ఉంచుకోవాలని, ప్రమాదం జరిగినప్పుడు తినేసోడాను ఉపయోగించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రజావాణి సందర్భంగా ప్రజావాణికి వచ్చే ప్రజలతో పాటు, అధికారులు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుఆయన వెల్లడించారు. ఇదే కార్యక్రమాన్ని తిరిగి గణతంత్ర దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించాలని ఆయన అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్‌ను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులు, ఎస్‌వికెఎం పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమీపం వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామ్‌లను కలెక్టర్ ఉదయ్‌కుమార్, రెవెన్యూఅదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, ఆయా శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లాకు నూతనంగా వచ్చిన ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన ఈవీఎంలను ఈసీఐఎల్ నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు, రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

-అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త: విద్య వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్ అధ్యక్షతన విద్య, వైద్యంపై జెడ్పీ స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో గుణాత్మకమైన మార్పులను చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవాలకు వచ్చే మహిళలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు అత్యంత అప్రమత్తతో ఉంటూ ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సి న బాధ్యత డాక్టర్లపైన ఉందన్నారు. విధుల నిర్వహణలో డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, వైద్యులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.జిల్లాలో 100 శాతం అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలు మెరుగు పడేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో జెడ్పీటీసీలు హరిచరణ్‌రెడ్డి, గౌరమ్మ, లక్ష్మమ్మ, రాంబాబు, నేజమ్మ, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# హామీలన్నీ అమలయ్యేనా?

● నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్



గ్రామాల్లో తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

ధరూర్,జనవరి 23 ప్రభాతవార్త: మండలంలోని ద్యాగదొడ్డి గ్రామంలో రెండవ విడత పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగ ఆదివారం రాత్రి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ బసచేసి సోమవారం ఉదయాన్నే గ్రామంలో కలియ తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్యం నిర్వహణ సరిగా లేక ఎక్కడెక్కడ మురుగునీరు, ఇళ్ల ముందర పారుతున్నదని, అలాగే శిథిలమైన ఇళ్లను తొలగించకుండా అలాగే ఉంచడం వల్ల పాముల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, క్రీడల పట్ల మక్కువ ఉన్న యువత క్రీడా ప్రాంగణం లేక ఇబ్బందులు పడుతున్నారని, కేవలం క్రీడాప్రాంగణం బోర్డు పొలంలో పాతి బిల్లులు ఎత్తుకున్నాయని వాపోయారు. ఎస్సీ కాలనీలో కరెంటు వైరు తెగిపడ్డా పట్టించుకోవడం లేదని చాలామంది ప్రజలు స్మశానవాటికకు దారిలేక ఇబ్బందులు పడుతున్నట్లు వర్షాకాలంలో వర్షపు నీటిలో మోకాలి వరకు నీళ్లవచ్చిన కూడా అలాగే శవాలను తీసుకెళ్తున్నామని ప్రజలు వాపోయారని కనీసం గ్రామంలో ఇలాంటి సమస్యలు తీర్చకుండా అధికార పార్టీ నాయకులు ఎందుకున్న ఉన్నట్లని గొంగళ్ల రంజిత్‌కుమార్ నిలదీశారు. గ్రామానికి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైతే గ్రామానికి గుడి కట్టిస్తానన్న హామీ ఇప్పటిదాకా నెరవేరలేదని గుడి వెనకాలే మురికి గుంత వల్ల ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా ఉందని వాపోయారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు పరశురాం, సవారన్న,జగ్గప్ప, చింతపండు వీరేష్, మనోజ్‌లతో పాటు జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులురంగస్వామి, ధరూర్‌మండల అధ్యక్షుడునెట్టెంపాడు గోవిందు,ఉపాధ్యక్షుడు మునెప్ప,కార్యదర్శి రాము,జగదీష్, హనుమంతు, ఎల్లప్ప,మహానంది తదితరులతో పాటుమల్దకల్ మండలఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్,కార్యదర్శి తిమ్మప్ప, ఆశన్న, నేతన్న పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 మహాసభలను జయప్రదం చేద్దాం

-ఫిబ్రవరి 5న నాగర్‌కర్నూల్ ఉమ్మడి జిల్లా మహాసభలు: టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్



మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5వ తేదీన టీయూడబ్ల్యూజే హెచ్-143 జర్నలిస్టు సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లాఖాన్, రాష్ట్ర నాయకులు దినకర్‌రావు, జిల్లా నాయకులు ఎస్.సురేష్, శేఖారాచారి, చంద్రశేఖర్‌రావులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్-143 మహాసభలను ఘనంగా నిర్వహించడానికి సంఘం సమాయత్తమైందని, మహాసభలకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో పాటు రాష్ట్ర నాయకులు, ఉమ్మడి జిల్లాలోని జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని అబ్దుల్లా ఖాన్ పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలోటీయూడబ్ల్యూజే హెచ్-143 నాయకులు ఉమాశంకర్, రాజేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

శ్రీరంగాపురం,జనవరి 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి వెంకటాపురం క్రాస్ రోడ్డు వరకు నాలుగు కీమీ ఆర్‌అండ్‌బీ రోడ్డు, గాంధీ చౌరస్తా నుండి 400మీటర్ల వరకు సీసీ రోడ్డుకు సోమవారం గాంధీ చౌరస్తాలో ప్రజా ప్రతినిధులు పాల్గొని భూమిపూజ నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయిత్రి పృధ్వీరాజ్, జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, సర్పంచ్ వినిలారాణి, ఉపసర్పంచ్ చీర్ల శివ సాగర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఆనంద్ రాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, గ్రామ అధ్యక్షులు మహేష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్, పెబ్బేరు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జలీల్, వార్డు మెంబర్ ఆంజనేయులు, అలీం, బాలయ్య, గ్రామస్తులు చంద్రయ్య, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దారి దోపిడీ దొంగల అరెస్టు



దారిదోపిడి దొంగతనంపై వివరిస్తున్న జిల్లా ఎస్పీ

ఇటిక్యాల,జనవరి 23 ప్రభాతవార్త : అలంపూర్ సర్కిల్ కార్యాలయ పరిధి ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు రోజుల క్రితం జరిగిన అంతరాష్ట్ర దారి దోపిడి దొంగలను 10మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 4 లక్షల 40 వేల నగదు,ఒక కారు, ఒక బొలేరో వాహనం, 7 సెల్‌ఫోనులు వారి నుండి స్వాధీనం చేసుకున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని కోదండపురం సిఐ కార్యాలయం ఆవరణలో జిల్లాఎస్పీ రంజన్ రతన్‌కుమార్, డీఎస్పీ రంగస్వామి, ఏ. సూర్యనాయక్‌తో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి అంతరాష్ట్ర దారి దోపిడి వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా కేసు వివరాలు ఆంధ్రప్రదేశ్ నంద్యాల టౌన్‌కు చెందిన కుమ్మరి శ్రీనివాస్ అనే వ్యక్తి విగ్రహాల తయారీ, పొగాకు హోల్‌సేల్ వ్యాపారం నిర్వహిస్తుండగా ఆయన ఆదేశాల మేరకు నంది కొట్కూర్‌కు చెందిన తిక్కస్వామి, మౌలాలి కలిసి బొలేరో వాహనం ఎపి 39 డబ్ల్యు 3713 బొలెరో వాహనంలో ఎగిరెర, రాయచూరు ప్రాంతాల నుండి 4 లక్షల 40వేల విలువ గల పొగాకు సంచులను తీసుకుని నంద్యాలకు వెళ్తుండగా మార్గ మధ్యలో ఈనెల 20వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపోతులపాడు గ్రామ స్టేజీ స్పీడు బ్రేక్ దగ్గర బొలేరో వాహనం నెమ్మది కాగా కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బొలేరో వాహనాన్ని అడ్డగించి వాళ్ల డ్రైవర్, ఓనర్ అయిన తిక్కస్వామి అతని సహాయకుడు మౌలాలిని బలవంతంగా కిందికి దింపి వారిని చేతులతో కొట్టి సెల్‌ఫోన్ లాక్కుని చెట్లలోకి తీసుకుని వెళ్లి బొలేరో వాహనాన్ని పెద్దపోతుల పాడు గ్రామంవైపు వెళ్లి అందులో ఉన్న 30 పొగాకు సంచులను అక్కడే ఉన్న మరో బొలేరో వాహనంలో వేసుకుని తిరిగి ఖాళీ బొలేరో వాహనం తీసుకుని వచ్చి డ్రైవర్ తిక్కస్వామి సహాయకుడిగా ఉన్న మౌలాలికి వాహనం, సెల్‌ఫోన్ ఇచ్చి విషయాన్ని ఎవరికైనా చెబితే అంతు చూస్తామని బెదిరించి వెళ్లారని డ్రైవర్, ఓనర్ అయిన తిక్కస్వామి పొగాకు ఉత్పత్తులను తెప్పించుకుంటున్న కుమ్మరి శ్రీనివాసులుకు చెప్పగా అతని ఫిర్యాదు మేరకు ఉండవెల్లి పోలీస్ స్టేష్‌లో ఫిర్యాదు చేశారు. అలంపూర్ సిఐ సూర్యనాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు, సిబ్బంది 72 గంటల్లోగా పదిమంది నిందితులను సోమవారం కర్నూలు కేంద్రంలోని పెద్ద మార్కెట్ వద్ద అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ వెల్లడించారు. వారి వద్ద 4 లక్షల 40 వేల రూపాయల నగదు,ఒక కారు, ఒక బొలేరో వాహనం, 7 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని, వీరిని అలంపూర్ కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పై నిందితులు కర్నూలు జిలాల్లలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారుగా గుర్తించారు. ఈ సంఘటనకు వివిధ కారణాలు పోలీసలు వెల్లడించారు. 72 గంటల్లో ప్రతిభ చూపిన పదిమంది నిందితులను పట్టుకోవడంతో పోలీస్ అధికారులను క్యాష్ రివార్డుతో ఎస్పీ అభినందించారు.

## క్రిమిసంహారక మందు సేవించి హోంగార్డు ఆత్మహత్య

-మూడేళ్లుగా తాడూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు



మృతి చెందిన హోంగార్డు సీహెచ్ పర్వతస్వామి(ఫైల్)

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ పోలీస స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన సీహెచ్ పర్వతస్వామి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి సీఐ హనమంతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ శివారులోని కొల్లాపూర్ చౌరస్తాకు సమీపంలో జ్ఞాన సరస్వతి ఆలయం ఎదురుగా వ్యవసాయ పొలంలో పర్వతస్వామి క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన వివరించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి మృతదేహన్ని మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి భార్య మల్లేశ్వరి ప్రైవేటు టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డుకు ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు నాగర్‌కర్నూల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

-నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త : జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నారాయణపేట జిల్లాలో ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిగ్రామంలో ప్రతి కళాశాల, పాఠశాలలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు, ప్రాధాన్యతతో పాటు బాధ్యతలు తెలిసే విదంగా అవగాహన, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటు విలువ గురించి రూపొందించిన ప్రతిజ్ఞను అందరి చేత చదివించే విధంగా చూడాలన్నారు. 25వ తేదీన ఉదయం 10 గం.లకు ప్రాంగణం నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ఒక భారీ ర్యాలీ నిర్వహించే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. అనంతరం అక్కడే సీనియర్ ఓటర్లను సత్కరించి కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పద్మజారాణి, ఆర్డీఓ రామచంద్ర నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.